# వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించిన న్యాయమూర్తి అనురాధ

**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 30.** నియోజకవర్గంలోని దేవరపల్లి మండలం గొల్లగూడెం గ్రామ శివారులో ఉన్న శ్రీమతి లగడపాటి రామలక్ష్మమ్మ రామానాయుడు దివ్యాంగుల, వృద్ధుల ఆశ్రమాన్ని కొవ్వూరు 9వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం అనురాధ సందర్శించారు. ఈ ఆశ్రమాన్ని గత కొన్ని ఏళ్ళ కిందట జాతీయ రహదారి ప్రక్కన కాగిత భాస్కరరావు స్థాపించారు. ఆనాటి నుండి ఇప్పటి వరకు ఎంతోమంది వికలాంగులు వృద్ధులకు భోజన వసతులు కల్పించి వారికి రక్షణ కల్పిస్తున్నారు. అయితే ఆ ఆశ్రమానికి ఆదివారం న్యాయమూర్తి అనురాధ వెళ్లి వ్యవస్థాపకులు భాస్కరరావుతో మాట్లాడారు. అక్కడ ఉన్నవారికి అందుతున్న సహాయ సహకారాలు ఇబ్బందులు వంటి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఏదైనా అవసరం ఏర్పడితే తనను సంప్రదించాలని న్యాయమూర్తి కోరారు. ఆశ్రమానికి వచ్చి సహాయం అందిస్తాం అన్న న్యాయమూర్తి అనురాధ తదితరులకు భాస్కరరావు



కృతజ్ఞతలు తెలిపారు. న్యాయమూర్తి వెంట గోపాలపురం ఎస్సై మనోహర్, న్యాయవాదులు ఎం వెంకటేశు, ఎండివి ప్రసాద్, కే బ్రహ్మయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# నగరంలో యేదేచ్ఛగా అక్రమ భవన నిర్మాణాలు

- రూ.కోట్ల మేర ప్రభుత్వ ఆదాయానికి గండి
- టౌన్ ప్లానింగ్ విభాగమే అక్రమాలకు అడ్డా
- ప్రజా ప్రతినిధుల, అధికారుల అండ ?
- గోదావరి పుష్కరాల నాటికైనా అక్రమ నిర్మాణాల పై ఉక్కుపాదం మోపుతారా ?

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 30**

సుమారు రెండు దశాబ్దాల క్రితం కార్పొరేషన్ స్థాయికి రాజమహేంద్రవరం నగరం ( సిటీ) గా మారినప్పటికీ నేటికీ నగర రూపు సంతరించకపోవడం నగర ప్రజలను అసంతృప్తికి గురిచేస్తోంది. నగరం అనగానే విశాలమైన రోడ్లు, జంక్షన్లు, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ, ప్లాన్డ్ గా భవన నిర్మాణాలు, అందమైన పార్కులు, పరిశుభ్రమైన, పర్యాటక ప్రదేశాలతో నగర ప్రజలను అలరించేదిగా ఉండాలి. అయితే కార్పొరేషన్ గా ఏర్పడిన తర్వాత మూడు పర్యాయాలు కార్పొరేషన్ పాలకమండళ్ళు పాలించినప్పటికీ, పది సంవత్సరాలు పాటు ఐఏఎస్ అధికారుల ప్రత్యేక పాలన జరుగుతున్నప్పటికీ పరిస్థితులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందానా ఉన్నాయి. క్షేత్రస్థాయిలో జరిగే వందలాది అతిక్రమణలను పర్యవేక్షణ చేసే నాథుడే కరవయ్యారు. రాష్ట్రంలోని మిగతా నగరాల కన్నా రాజమహేంద్రవరం నగర స్థాయిని అందుకోవడంలో వెనకబడిందని ప్రజా సంఘాలు వాదనలు వినిపిస్తున్నాయి. వెనకబాటుకు గల కారణాలను విశ్లేషిస్తే ప్రధానంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ప్లాన్లు రహితంగా అక్రమ భవన నిర్మాణాలు, రోడ్లు, డ్రైనేజీల ఆక్రమణలతో నగరం సుందర రూపం కోల్పోయిందని విమర్శలు వస్తున్నాయి. నానాటికి నగరం విస్తరించ డం, జనాభా పెరుగుదలతో భవన నిర్మాణాలు విస్తృతంగా పుట్టుకొస్తున్నాయి. దాంతో నగరంలోని రోడ్లు, డ్రైనేజీల వంటి మౌలిక వసతులు ఆక్రమణల బాట పడుతున్నాయి. కార్పొరేషన్ లోని టౌన్ ప్లానింగ్ విభాగం అక్రమాలకు అడ్డాగా మారిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో మిగతా కార్పొరేషన్లలో ( సిటీలు ) రోడ్ల విస్తరణతో, క్రమబద్ధమైన మౌలిక వసతుల అభివృద్ధితో సుందర నగరాలుగా విలసిల్లుతుంటే, రాజమహేంద్రవరం నగరం మాత్రం ఇరుకు రోడ్లు, అస్తవ్యస్తమైన వీధులు, డ్రైనేజీల ఆక్రమణలతో , రోడ్లమీద పారే మురికి నీరు, అపరశుభ్రంగా ఉండే పార్కులు, ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు, మౌలిక వసతులను మెరుగుపరచకపోవడం వంటి నిర్లక్ష్యపు విధానాలతో నగరం సుందరీకరణ కోల్పోవడమే కాక, పై సమస్యలతో నగర ప్రజలు సతమతమవుతున్నారు.



కార్పొరేషన్ లోని 50 వార్డుల్లోనూ సచివాలయాలు ఏర్పాటుతో పాటు, 50 మంది ప్లానింగ్ సెక్రటరీలు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నగరంలో ఏ మూల ఎలాంటి అక్రమ కట్టడం జరుగుతున్న వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి వెళ్లగలిగే నెట్వర్క్ కలిగి ఉంది. అయితే, సచివాల యల వార్డు ప్లానింగ్ సెక్రటరీల నుండి ఉన్నతాధికారుల వరకు విధి నిర్వహణలో బాధ్యత రాహిత్యం, ముడుపుల మత్తు తాండవించడంతో నగరంలో ప్రతి చోట అక్రమ నిర్మాణాలు యేదేచ్ఛగా జరుగు తున్నాయని ఆరోపణలు హల్చల్ చేస్తున్నాయి. గత అక్టోబర్ నెల చివరి నాటికి నగరంలో సుమారు 300 పైబడి అక్రమ భవన నిర్మాణాలు చోటు చేసుకున్నాయని తెలుస్తోంది. అక్రమణదారులకు రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది లోపాయి కారి సంపూర్ణ మద్దతు ఉండడంతో సంబంధిత ఉన్నత అధికారులు చట్ట, శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకునేందుకు వెనకంజ వేస్తున్నారని విమర్శలు తలెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై ప్రజా సంఘాల నుంచి ఆరోపణలు, మీడియాలో వ్యతిరేక వార్త కథనాలు వెలువడినప్పుడు, న్యాయపరంగా చిక్కులు ఎదురైనప్పుడు ఉన్నత అధికారుల నుంచి ఒత్తిడిలు తప్పించుకోవడానికి, మున్సిపల్ చట్టాల్లోని లొసుగులు ఆధారంగా ఆక్రమణదారులకు నామామంత్రంగా నోటీసులుజారీ చేసి సరిపెట్టు కుంటున్నారని అధికారుల తీరుపై ప్రజాసంఘాలు ధ్వజమెత్తుతున్నాయి. క్షేత్రస్థాయిలో జరిగే అక్రమ నిర్మాణాలపై శాఖా పరంగా జరిమానాలు విధించడం, అక్రమ నిర్మాణాలను భౌతికంగా తొలగించడం, అవసరమైతే క్రిమినల్ కేసులు పెట్టేవరకు వెళ్ళవలసి ఉండగా, అక్రమార్కులకు రాజకీయ పలుకుబడి, ఆర్థిక ,అంగ బలం ఉండడంతో చేలారేగిపోతున్నారని తెలుస్తోంది. కార్పొరేషన్ లో గత రెండు దశాబ్దాలుగా వందలాది అక్రమ నిర్మాణాల వల్ల కోట్లాది రూపాయల మేర ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని ప్రతిపక్ష పార్టీలు విమర్శించడాన్నీ నగర ప్రజలు గుర్తుచేస్తున్నారు. కార్పొరేషన్ గా అవతరించినప్పటినుండి నేటి వరకు కార్పోరేషన్ కు ఐఏఎస్ అధికారులు కమిషనర్లుగా వస్తున్నప్పటికీ వారు పాలనా పరంగా నగర పరిస్థితులపై పట్టు సాధించి, ప్రణాళిక బద్ధ కార్యాచరణ కు సిద్ధపడే తరుణంలో బదిలీల వేటు పడడం ఆనవాయితీగా మారిందని నగర ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అక్రమ భవన నిర్మాణాలపై కొరడా ఝులిపించేందుకు, ప్రభుత్వ ఆదాయాన్నీ సమకూర్చుకునేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన బి పి ఎస్ పథకం అమలు చేస్తారా ! లేక ఆటకెక్కి స్తారా అనే సందేహం ప్రజా సంఘాలు, నగర ప్రజలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకంలో



భాగంగా నిర్మించిన అక్రమ కట్టడాలను చదరపు అడుగులతో లెక్క కట్టి ఆ మేరకు జరిమానాలతో క్రమబద్ధీ కరించుకునే అవకాశం కల్పించింది. నగరంలో అధికారికంగా 300 అక్రమ భవన నిర్మాణాలను ఉన్నాయని చెప్తున్నప్పటికీ అనధికారికంగా రెండింతలు ఉండొచ్చని తెలుస్తోంది. ఈ పథకంలో విధించిన గడువు అనంతరం కట్టిన అక్రమ నిర్మాణాలను కూడా కార్పొరేషన్ అధికారులకు, సిబ్బందికి ముడుపులు ముట్ట జెప్పి క్రమబద్ధీకరిం చుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రానున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో కోట్లాది ప్రజలు, వాహనాలు వస్తాయని అంచనాల నేపథ్యంలో నగరంలోని అక్రమ నిర్మాణాలను తొలగించడంలో ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో సమగ్ర, కార్యాచరణకు సిద్ధం కావాలని నగర ప్రజలు, ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

# డిసెంబరు 1న పీజీఆర్ఎస్ కార్యక్రమం

## ప్రజలు 1100 కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోండి కలెక్టర్



**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 30:** ప్రజా సమస్యలను త్వరితంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం డిసెంబరు 1న కూడా యథావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ప్రకటించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు కాకినాడ కలెక్టరేట్‌లోని వివేకానంద హాలులో జిల్లా స్థాయిలో పీజీఆర్ఎస్ నిర్వహించబడుతుందని తెలిపారు. అర్జీదారులు తమ సమస్యలను, ఫిర్యాదులను ముందస్తుగా %వీవవసీయిఎ.ఖజా.వ్రశీజ.అఅ% వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చని సూచించారు. తమ అర్జీల పురోగతి, స్థితిగతులు, పరిష్కారానికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవడానికి ప్రభుత్వము ఏర్పాటు చేసిన కాల్స్ సెంటర్ 1100 నంబరును వినియోగించుక్కోలని ప్రజలను కోరారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు అధికారుల ముందుకు తీసుకుని రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటారని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ షణ్మోహన్ సగిలి పేర్కొన్నారు.

# దూసుకు వచ్చిన తుఫాన్ ముంచుకొచ్చిన ముప్పు

**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 30.** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మెట్ట ప్రాంతంలో ఆదివారం ఓ మోస్తారు నుండి భారీ వర్షాలు కురిసాయి. ఉదయం నుండి ఆకాశం మేఘావృతం అయింది. మబ్బులు కొమ్ముకున్నాయి. సాయంత్రం నుండి చిరుజల్లులతో కూడిన వర్షం చినుకు చినుకు గాలి వాన మాదిరిగా పెరిగిపోయింది. ఒక ప్రక్క కురుస్తున్న వర్షాలు మరో ప్రక్క ముమ్మరంగా వరి కోతలు, పొగాకు నాట్లు జరుగుతున్నాయి. ఈ ఏడాది వరుస తుఫానులతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. భారీ వర్షాలు కారణంగా వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. వర్షాలు తగ్గుముఖం



పట్టడంతో రైతులు వరి కోతలపై దృష్టి సారించారు. మండలంలో ఇప్పటికీ 50 శాతం కోతలు జరిగాయి. మిగిలిన సగం పంట కొయ్యవలసి ఉన్నది అని రైతులు చెబుతున్నారు. యంత్రాల ద్వారా వరి పంటను కోసి ధాన్యాన్ని రహదారులపై ఆరబెడుతున్నారు. ప్రస్తుత వాతావరణం దినదిన గండంగా మారుతూ ఉండడంతో రైతులు పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రహదారులపై పగలంతా ఆరబెట్టి సాయంత్రం టార్పను లు కప్పి భద్రపరుచుకుంటున్నారు. అక్కడక్కడ వర్షానికి ధాన్యం సైతం తడిసిపోయే పరిస్థితి. ఇది ఇలా ఉంటే వర్జీనియా పొగాకు రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. అక్టోబర్, నవంబర్ నెలలలో తరచూ కురిసిన వర్షాల కారణంగా భూమి తేమగా ఉంది నాట్లు వేయడానికి అనుకూలించక పోవడంతో రైతులు మీనా మేషాలు లెక్క పెట్టారు. నవంబర్ రెండో వారంలో వాతావరణం అనుకూలించడంతో నాట్లు వేయడం మొదలుపెట్టారు. ప్రస్తుతం పొగాకు నాట్లు తుది దశకు చేరుకున్నాయి. ఇటువంటి తరుణంలో కురుస్తున్న వర్షాల కారణంగా మిగిలిన నాట్లు ఆగిపోయే పరిస్థితి ఉండగా నాట్లు వేసిన తోటలు వర్షానికి కొట్టుకుపోయే ప్రమాదం ఉందని రైతుల గగ్గోలు పెడుతున్నారు. కొన్నిచోట్ల తోటలకు మందు సైతం పెడుతున్నారు. ఈ వర్షాలకు ఆ మందు నీటిలో కొట్టుకుపోయి తీవ్ర నష్టాన్ని చవిచూచే పరిస్థితి నెలకుంటుందని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



# ఆక్రమణలో పంచాయతీ చేతి పంపు

## పట్టించుకోని అధికారులు

**వై రామవరం, పెన్ పవర్, నవంబర్ 30:** బాటసారుల దాహార్తి కోసం ఏర్పాటుచేసిన చేసి పంపు ఆక్రమణాలకు గురైన సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. వివరాల్లోనికి వెళితే మండలంలోని పి. ఎర్రగొండ పంచాయతీ పరిధిలోని కోకిత గొంది సెంటర్లో రహదారి ప్రక్కనే చేసి పంపు నిర్మించడం జరిగిందని తెలిపారు. బాటసారులు, ఇతరులకు ఉపయోగపడే విధంగా చేతి పంపు నిర్మాణం చేపట్టారని అన్నారు. ప్రస్తుతం చేతి పంపు హెడ్ ను తొలగించి, సబ్ మెర్సిబుల్ పంపును ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. గతంలో చేతిపంపు నిర్మాణం చేపట్టినప్పుడు ఆ సెంటర్లో ఒక ఇల్లు కూడా ఉండేది కాదని, ప్రస్తుతం మూడిళ్లు ఉన్నాయని తెలిపారు. వీరు ఒక అవగాహనతో చేతి పంపుకు మోటర్ బిగించారని అంటున్నారు. అక్రమంగా మోటార్ నిర్మించడంపై పలువురు బాటసారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న సంబంధిత అధికారులు ఈ ఆక్రమణను పట్టించుకోకపోవడం విశేషం అని అంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి బాటసారులకు కూడా మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరుచున్నారు.



# దోసకాయలపల్లి గ్రామంలో దారుణ హత్య..



చేతబడి చేశాడన్న అనుమానంతో బావ ను చంపిన బావమరిది..

**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 30:** తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలందోసకాయల పల్లి గ్రామంలో తెల్లవారుజామున దారుణ హత్య జరిగింది. ఆదివారం ఉదయం దోసకాయలపల్లి గ్రామంలో పిల్లి ఆనంద్ (30) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. చేతబడి చేశారన్న అనుమానంతో బావను బావమరిది కత్తితో నరికి చంపాడు. అనంతరం స్టేషన్ కి వెళ్లి లొంగి పోయాడు. ఈ సందర్భంగా సిఐ సత్య కిషోర్ మాట్లాడుతూ మేకను కోయడానికి మృతుడు వెళుతుండగా కాపు కాసి బామ్మర్ది దాడి చేసాడు. మృతుడు ఆనంద్ నరేంద్రపురానికి చెందిన వ్యక్తిగా దోసకాయలపల్లి గ్రామానికి చెందిన వేరే కులానికి చెందిన అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకుని దోసకాయల పల్లి గ్రామంలో నివాసం నివాసం



ఉంటున్నారని మృతి చెందిన ఆనందుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని సిఐ సత్య కిషోర్ మీడియాకు తెలియజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

